జగన్ పాలన స్వర్ణయుగం

- హోం మంత్రి తానేటి వనిత, ఎంపీ భరత్‌రామ్
- దొమ్మేరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం
- వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించిన మంత్రి, ఎంపీ

కొవ్వూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన ఓ స్వర్ణయుగమని హోం శాఖ మంత్రి తానేటి వనిత, ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. దొమ్మేరు-1 సచివాలయం వద్ద గురువారం రాత్రి నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వారు మాట్లాడారు. గడచిన నాలుగున్నరేళ్ల కాలంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ఏయే సచివాలయం పరిధిలో ఎంత మందికి ఏ మేరకు లబ్ధి చేకూర్చామో తెలియజేసే విధంగా బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న నాయకులు ముఖ్యమంత్రి సంక్షేమ పథకాల ద్వారా చేకూర్చిన మేలు, చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని సూచించారు. జగనన్న ఇచ్చిన హామీలు ఏవిధంగా అమలు చేసిన చూపించారో ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. దొమ్మేరు సచివాలయం పరిధిలోనే రూ.48.57 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు మేలు చేకూరిందన్నారు. అనంతరం పల్లెకు పోదాం బుక్‌లెట్‌లను మంత్రి వనిత, ఎంపీ భరత్‌రామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కాకర్ల నారా యుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభి రామారావు, సర్పంచ్ తానేటి కుమారి మాట్లాడారు. జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ, డీఎల్‌డీవో వి.శాంతమణి, ఎంపీడీవో కె.సుశీల, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చౌటుపల్లి వీరన్న, మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, దొమ్మేరు నాయకులు పాల్గొన్నారు. కొవ్వూరు పట్టణంలో మూడో సచివాలయంలో గురువారం సాయంత్రం జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా అందించిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం సమీపంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, వైస్ చైర్ పర్సన్లు మన్నె పద్మ, గండ్రోతు అంజనీదేవి,పట్టణ పార్టీ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు,గౌరవ అధ్యక్షుడు నగ్గలపాటి శ్రీనివాస్,శ్రీరామ సొసైటీ అధ్యక్షుడు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.



దొమ్మేరులో మాట్లాడుతున్న హోమ్ మంత్రి తానేటి వనిత,చిత్రంలో ఎంపీ మార్గాని భరత్‌రామ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు రాజీవ్ కృష్ణ

సంక్షేమం కావాలంటే.. జగన్ కావాలి

పెరవలి: సంక్షేమం, అభివృద్ధి కావాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి అధికారంలోకి రావాలని ఎంపీపీ కార్పెర్ల ప్రసాద్ తెలిపారు. లంకమాలపల్లి సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో ప్రజల సంక్షేమానికి రూ.64.79 కోట్లు, అభివృద్ధి రూ.30.52 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వీరమల్లు సత్యనారాయణ, మండలం గృహసారథులు అధ్యక్షుడు రామగుడుల సూర్యనారాయణ, ఎంపీటీసీలు బొకే వెంకటేశ్వర్లు, పల్లేటిరవి, సొసైటీ అధ్యక్షుడు సూరిబాబు అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ మేలు

ఉండ్రాజవరం: ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ప్రభుత్వానిదేనని జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య అన్నారు. సత్యవాడ సచివాలయం వద్ద సర్పంచ్ ఇందుకూరి దేవి భార్గవి ఆధ్వర్యంలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తుల సమక్షంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. రాత్రి నాయకులు పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు, చిలకపాడు సర్పంచ్ తిరుమళ్ళ సూర్యకుమారి, సత్యవాడ సొసైటీ అధ్యక్షుడు పెనుమత్స వెంకట సుబ్బరాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఐవీఎస్ రాజు, పి.గణపతి రాజు, ఎంపీడీవో గాదిరాజు రామకృష్ణంరాజు, కార్యదర్శి శ్రీనివాసు పాల్గొన్నారు.

రాష్ట్రానికి జగనే కావాలి : ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

గోపాలపురం: అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలంటే రాష్ట్రానికి జగనే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. గంగోలు పంచాయతీ పరిధిలోని హుకుంపేటలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్‌పేరుతో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, మండలపార్టీ కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి ఎస్‌కె వల్లీ, మండలమహిళా కన్వీనర్ యండపల్లి కవిత, మండల సచివాలయ కన్వీనర్ తానింకి సత్యనారాయణ పాల్గొన్నారు.

నల్లజర్ల: జగన్నాథపురంలో సర్పంచ్ చెల్లారి రామశ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు మేలు జరగాలంటే మళ్లీ వైఎస్ జగన్ అధికారంలోకి రావాలన్నారు. గ్రామంలో రూ.24కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. పార్టీ నాయకులు గగ్గరశ్రీనివాస్, కారుమంచి రమేష్, బంక అప్పారావు, ముప్పిడి వెంకటరత్నం, మద్దిపాటి ప్రసాద్, రాజ్‌కుమార్, బుంగాసుబ్బారావు, పిచ్చుకల ప్రసాద్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



హుకుంపేటలో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

చిక్కాలలో..

చాగల్లు: చిక్కాలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎంపీపీ మట్టా వీరాస్వామి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ జెండాను ఆయన ఆవిష్కరించారు. గ్రామంలోరూ.36.30 కోట్లతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేశామన్నారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, పార్టీ మండల గౌరవ అధ్యక్షుడు, మండల అధ్యక్షుడు జుట్టా ఏడుకొండలు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, సర్పంచ్ కొయ్యే మణి, ఎంపీటీసీ సభ్యుడు పిల్లి తిరుమలరావు, కార్పొరేషన్ డైరెక్టర్ సంసాని రమేష్, సొసైటీ అధ్యక్షుడు సుంకర రాయుడు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పెద్దేవంలో..

తాళ్లపూడి: పెద్దేవంలో గురువారం వై ఏపీ నీడ్స్ జనగ్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు తోట రామకృష్ణలతో కలిసి సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ పథకాలు తెలియ జేసే బోర్డును ఆవిష్కరించారు. ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు, మండల కన్వీనర్ కాకర్ల వెంకటేస్వర రావు, సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు ముప్పిడి దమయంతి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దుద్దుకూరులో..

దేవరపల్లి: దుద్దుకూరు గ్రామ సచివాలయం వద్ద గురువారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎంపీపీ కేవీకే దుర్గారావు ప్రారంభించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, సర్పంచ్ బొంతా నాగమణి, సొసైటీ అధ్యక్షుడు కాండ్రు రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు విప్పర్తి చంద్ర, జ్యేష్ఠ సునీత, మండల సచివాలయ కన్వీనర్ల అధ్యక్షుడు కుసులూరి వెంకటసతీష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ గారపాటి రమాప్రభ, ద్వారకాతిరుమల దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యురాలు ఆచంట అనసూయ, గ్రామ సచివాలయం కార్యదిర్శి బి.రామచంద్రరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. దుద్దుకూరులో పార్టీ పతాకాన్ని పార్టీ మండల కన్వీనర్ కూచినూడి సతీష్, ఎంపీపీ కేవీకే దుర్గారావు ఆవిష్కరించారు.



లంకమాలపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్



సత్యవాడ కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య



చిక్కాలలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, పార్టీ నాయకులు



దుద్దుకూరులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, ఎంపీపీ కేవీకే దుర్గారావు

చరిత్రలో నిలిచేలా సంక్షేమ పథకాలు



కోరుమామిడిలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాలు అమలు చేసి, నాలుగున్నరేళ్ల పాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు గుండెల్లో నిలిచిపోయారని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. కోరుమామిడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. కోరుమామిడిలో రూ.30.14 కోట్ల సంక్షేమ పథకాలు, రూ.9.60 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలకు సంబంధించిన సమాచార బోర్డులను, పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్సార్ సీపీ స్తూపం వద్ద పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సీఎం జగన్ తనదైన ముద్రతో పాలనలో ఎన్నో సంస్కరణలు చేపట్టారన్నారు. మళ్లీ జగనే రాష్ట్రానికి సీఎం కావాలంటే ప్రజలంతా సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు పలకాలన్నారు. అనంతరం అభివృద్ధి కరపత్రాలు పంపిణీతో పాటు, పార్టీ నాయకులకు, కార్యకర్తల ఇళ్లపై పార్టీ జెండాను ఎగురవేశారు. సంక్షేమ పథకాలపై పార్టీ శ్రేణులంతా అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, సర్పంచ్ అంబటి గోపమ్మ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

- డ్వామా పీడీ జగదాంబ
- చాగల్లులో ఉపాధి పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక

చాగల్లు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని డ్వామా పీడీ పి.జగదాంబ తెలిపారు. చాగల్లు మండలంలో జరిగిన 2022 ఏప్రిల్ ఒకటి నుంచి 2023 మార్చి 31వ తేదీ వరకూ, 2023 సెప్టెంబర్ ఒకటి నుంచి 2023 సెప్టెంబర్ 30వ తేదీ వరకూ 1658 పనులకు సంబంధించి రూ.5.15 కోట్లపై సామాజిక తనిఖీ నిర్వహించారు. అధికారుల బృందం ఈనెల రెండో తేదీ నుంచి 8వతేదీ వరకూ ఆయా గ్రామాల్లో విచారణ చేపట్టిన దానిపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సోషల్ ఆడిట్ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదాంబ మాట్లాడుతూ ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోషల్ ఆడిట్ వివరాలను సామాజిక తనిఖీ బృందం సమావేశంలో చదివి వినిపించారు. క్లస్టర్ ఏపీడీ అప్పలరాజు, ఎంపీడీవో బి.రాంప్రసాద్, ఇన్‌చార్జి ఎస్ఆర్‌పీ రేణుకా లక్ష్మి, .టిఎ భాస్కర్, సచివాలయ ఇంజినీరింగ్ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బృందం సభ్యులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



చాగల్లులో సోషల్ ఆడిట్ ప్రజా వేదిక నిర్వహిస్తున్న దృశ్యం

సురక్ష.. ప్రజలకు శ్రీరామరక్ష

గోపాలపురం: రాష్ట్రంలో అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నామని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. వెంకటాయపాలెం సచివాలయం వద్ద గురువారం జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ ఆరోగ్య సురక్షా వైద్యశిబిరాల ప్రజలకు శ్రీరామరక్ష వంటివన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 130 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, సర్పంచ్ మేకా సతీష్‌బాబు, ఎంపీటీసీ కె.రమేష్, సొసైటీ చైర్మన్ దుగ్గిరాల రమేష్‌బాబు, నాయకులు పి.అన్సర్‌బాషా, వడ్లమూడి రాజేంద్రప్రసాద్, గుబ్బల రమేష్‌బాబు పాల్గొన్నారు.



వెంకటాయపాలెం శిబిరంలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

నిడదవోలు: కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్టీసీ యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వర్రే శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో షాదీఖానాలో గురువారం ఏపీఎస్ ఆర్టీసీ వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలం సత్తిబాబు అధ్యక్షతన యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వర్రే శ్రీనివాస్ ఆర్టీసీ కార్మికుల సమస్యలపై చర్చించారు. కార్మికుల మెడికల్ అవసరాల కోసం ఏలూరు డిపోకు వెళుతున్నామని, జిల్లాలు విడిపోయిన మేరకు నిడదవోలు ఆర్టీసీ డిపోను రాజమహేంద్రవరం డిపోలో కలిసిపోవడంతో మెడికల్ అవసరాల కోసం రాజమహేంద్రవరం డిపోలో అవకాశం కల్పించాలని పలువురు కార్మికులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్టీసీ వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ అసోసియేషన్‌ను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్న నిడదవోలు ఆర్టీసీ డిపో సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తీరుపై యూనియన్ నాయకులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి. ఎండీ మొహిద్దీన్, ఉపాధ్యక్షుడు ఎస్‌కే షరీఫ్, షరీఫ్ చైర్మన్ వి.రామారావు, గ్యారేజ్ కార్యదర్శి జె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసీ యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

న్యాయసేవలపై విద్యార్థులకు అవగాహన

కొవ్వూరు: న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా పట్టణంలో అభాస్య పాఠశాలలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి ఎన్.శ్రీనివాస రావు, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జె.బాల త్రిపుర సుందరి, సెకండ్ అడిషనల్ అండ్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.సాయికృష్ణ తదితరులు వివిధ చట్టాల గురించి వివరించారు. పాఠశాల చైర్మన్ పాలడుగుల రఘురామ్, న్యాయవాదులు పి.ప్రకాష్,వీఆర్‌వీ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు

హోమ్ మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి ఆర్థిక లబ్ధి చేకూరిందని రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత, ఎంపీ మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. దొమ్మేరు గ్రామంలో గురువారం రాత్రి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి వనిత, ఎంపీ భారత్ గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి, ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ సంక్షేమ పథకాల అమలు ద్వారా ఆయా కుటుంబాలకు చేకూర్చిన లబ్ధిని లెక్కలతో సహా వివరించారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు ఎస్.రాజీవ్ కృష్ణ, ఎంపీపీ కాకర్ల నారాయుడు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, మాజీ సొసైటీ అధ్యక్షుడు ముదునూరి నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణ రాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభి రామారావు, నాయకులు బొల్లిన సతీష్, కొమ్మన మణిబాబు, సర్పంచ్ తానేటి కుమారి, మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



దొమ్మేరు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న హోం మంత్రి తానేటి వనిత, ఎంపీ మార్గాని భరత్‌రామ్

పాలంగి గ్రామంలో గడప గడపకూ

ఉండ్రాజవరం: పాలంగి గ్రామంలో గురువారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి పథకాలు తెలియజేసి వారు పొందిన లబ్ధిని వివరించారు. ఆయనతోపాటు ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, పాలంగి సొసైటీ అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటేశ్వర రావు, సర్పంచ్ బొక్క శ్రీనివాసు, ఏఎంసీ వైస్ చైర్మన్ వేలిచేటి జానకీరామయ్య, బొక్క శివ కుమార్, పాలాటి శరత్ బాబు, బస్వా ఏసుబాబు, మేళం చిరంజీవి, దోడ్డా సూర్యానారాయణ, పేచ్చేటి గోపి, కోల్లి రాంబాబు, జుత్తిగ కిషోర్, నేకూరి వీర్రాజు తదితరులు ఉన్నారు.

సచివాలయాలతో అందుబాటులో ప్రభుత్వ సేవలు

- హోం మంత్రి తానేటి వనిత
- ఎస్.ముప్పవరంలో సచివాలయ భవనం ప్రారంభం

చాగల్లు: సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో ప్రజలందరూ గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు పొందుతున్నారని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. ఎస్.ముప్పవరం గ్రామంలో రూ.40 లక్షలలో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని గురువారం రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. జెడ్పీవైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, ఎంపీపీ మట్టావీరాస్వామి, జెడ్పీటీసీ సభ్యులు గారపాటి విజయదుర్గ, శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, వైఎస్సార్ సీపీ మండల గౌరవ అధ్యక్షుడు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, ఎస్.ముప్పవరం సర్పంచ్ ముప్పిడి మహాలక్ష్ముడు, కార్పొరేషన్ డైరెక్టర్లు పొన్నాడ సింహాద్రి, సంసాని రమేష్, సొసైటీ అధ్యక్షుడు గూడపాటి శివ, నాయకులు పాల్గొన్నారు.

కొవ్వూరు: దొమ్మేరు గ్రామంలో నూతన నిర్మించిన గ్రామ సచివాలయం-1ని హోమ్ మంత్రి తానేటి వనిత ప్రారంభించారు. ఈ భవనాన్ని రూ.59.8లక్షలతో నిర్మించారు అనంతరం శిలాఫలకాలను మంత్రి ఆవిష్కరించారు. అంతకు గణేష్‌నగర్‌లో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఎస్.రాజీవ్‌కృష్ణ, ఎంపీపీ కాకర్ల నారాయు డు, సర్పంచ్ తానేటి కుమారి, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నుంచి చిలకా సతీష్ సస్పెన్షన్

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన చిలకా సతీష్‌ను వైఎస్సార్ సీపీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ళ నాని ఒక ప్రకటనలో తెలిపారు. చిలకా సతీష్ వైఎస్సార్ సీపీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో అతని వైఖరిపై గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. దీనిపై క్షుణంగా పరిశీలించిన మీదట సతీష్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్నారు. ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్లు పి.మిథున్‌రెడ్డి, పిల్లి సుభాష్‌చంద్రబోస్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే ఆళ్ళ నాని తెలిపారు.

భక్తులకు అసౌకర్యం లేకుండా చర్యలు

కొవ్వూరు: ఈనెల 20వ తేదీన కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో గోష్పాదక్షేత్రంలో నిర్వహించే గోదావరి హారతీకి హాజరయ్యే భక్తులకు ఏవిధమైన అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్ ప్రకటించారు. గోదావరి హారతిపై వివిధ శాఖల అధికారులతో గురువారం రాత్రి ఆర్డీవో కార్యాలయం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున క్షేత్రం పారిశుద్ధ్యం, లైటింగ్, తాగునీటి సరఫరా వంటివి మున్సిపాలిటీ ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. గోదావరి నదిలో ఏటా మాదిరిగానే 21 సేఫ్టీ బోట్లు, ఒక రెస్క్యూ బోటుని ఏర్పాటు చేయాలన్నారు. గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు వంటివి సిద్ధం చేసుకోవాలని మత్స్య శాఖ ఏఐఎఫ్‌పీ కృష్ణవేణిని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకి ఏవిధమైన ఆటంకాల్లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఆర్డీవో కార్యాలయం ఏవో జీఎస్ఎస్ జవహర్ బాజీ మాట్లాడుతూ క్షేత్రానికి వేలాది మంది భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు, మందులు సిద్ధంగా ఉంచాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో జె.సంధ్యని ఆదేశించారు. అగ్ని మాపక సిబ్బంది క్షేత్రం శుభ్రం చేసే సమయంలో అగ్నిమాపక సిబ్బంది సహకరించాలని సూచించారు. మునిసిపాలిటీ ద్వారా మహిళ భక్తులకు తాత్కలిక మరుగుదొడ్ల వసతితో పాటు దుస్తులు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మళ్లీ జగనన్నే అధికారంలోకి రావాలి

100 రోజుల ప్రజా చైతన్య యాత్ర చేపట్టిన జయకుమార్

దేవరపల్లి: రాష్ట్ర భవిష్యత్ కోసం మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిగా ఎన్నుకుందామంటూ ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఈదుముడి గ్రామానికి చెందిన కావూరి జయకుమార్ చేపట్టిన వంద రోజుల ప్రజా చైతన్య యాత్ర గురువారం దేవరపల్లి చేరుకుంది. స్థానిక క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే తలారి వెంకట్రావును కలసి యాత్ర గురించి జయకుమార్ వివరించగా ఆయన అభినందించారు. ఈ సందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ నుంచి సెప్టెంబరు 12న యాత్ర ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. ఆటోపై చేస్తున్న ఈ యాత్ర డిసెంబరు 21న ఇచ్ఛాపురంలో ముగుస్తుందన్నారు. ఈయాత్రకు వైఎస్సార్ సీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి దొమ్మేరు చేరుకున్న జయకుమార్‌ను హోమ్ మంత్రి తానేటి వనిత, ఎంపీ మార్గాని భరత్‌రామ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఎస్.రాజీవ్‌కృష్ణ అభినందించారు.

నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

గోపాలపురం: పదో తరగతి పరీక్షలో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు పని చేయాలని డీవైఈఓ కె.తిరుమలదాసు అన్నారు. గురువారం భీమోలు జెడ్పీహైస్కూల్‌ను ఆయన పరిశీలించారు. ఈయన వెంట ఎంఈఓ జి.శ్రీనివాసరావు, హెచ్ఎం చాపల రామారావు, విద్యాకమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహశాస్త్రి, సీఆర్పీ కొయ్య నాగరాజు ఉన్నారు.

సారాతో ఇద్దరి అరెస్టు

గోపాలపురం: మండలంలో రాంపాలెం, గోపాలపురం పెద్దగూడెం గ్రామాల్లో సారా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై కె.సతీష్‌కుమార్ గురువారం విలేకరులకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రాంపాలెంకు చెందిన గొరపాటి శ్రీను నుంచి 10 లీటర్లు సారా, మోటారుసైకిల్, పెద్దగూడెంలో కోరిపల్లి రమణ వద్ద 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేసి కొవ్వూరు కోర్టుకు తరలించినట్టు ఎస్సై సతీష్‌కుమార్ చెప్పారు.

వేగేశ్వరపురంలో జాబ్‌మేళా

తాళ్లపూడి: వేగేశ్వరపురం కాకర్ల రామయ్య కల్యాణ (బల్లిపాడు) మండపం వద్ద గురువారం వికాస, మానవత సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర హోం శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ష్ట్రంలోని పరిశ్రమల్లో 75 శాతం స్థానిక యువతకే ఉపాధి కల్పించాలని జగనన్న ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ జాబ్ మేళాకు 434 మంది హాజరుకాగా 211 మంది ఎంపికైనట్టు నిర్వాహకులు తెలిపారు. జాబ్‌మేళాలో 24 కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, వికాస ప్రతినిధులు, మండల రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంహద్రి జనార్దనరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

చాగల్లు:వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై సీహెచ్‌వీ రమేష్ గురువారం తెలిపారు. ఊనగట్ల గ్రామానికి చెందిన కేతా పాటేశ్వరరావు తన భార్య దుర్గాదేవిని ఎక్కువగా ఫోన్ మాట్లాడుతుందని మందలించడంతో సెప్టెంబర్ 13వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. భర్త ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

కట్నం వేధింపులపై కేసు

కొవ్వూరు: అదనపు కట్నం కోసం తన భర్త, అత్త, మామ, ఆడపడుచు వేధింపులకు గురిచేస్తున్నారని సీతంపేటకి చెందిన బొద్దూరు రేవతి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై జి.సతీష్ తెలిపారు.

శశిలో రూ.30 లక్షల చోరీ

ఉండ్రాజవరం: వేలివెన్నులోని శశి విద్యాసంస్థలో గురువారం రూ.30లక్షలు చోరీకి గురైనట్టు క్యాషియర్ బూరుగుపల్లి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై కె.రామారావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. విద్యాసంస్థలో బుధవారం రాత్రి 7 గంటలకు విద్యార్థుల ఫీజుల ద్వారా వచ్చిన నగదును క్యాషియర్ సత్యనారాయణ బీరువాలో చెక్కా ఆరలో పెట్టి ఇంటికి చేరుకున్నాడు. గురువారం ఉదయం 8 గంటలకు వెళ్లి చూసేసరికి బీరువా తాళాలు గుర్తు తెలియని వ్యక్తులు పగలుకొట్టి ఉండడంతో శశి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లాడు. దాంతో వారు పోలీసులకు సమాచారం అందించడంతో కొవ్వూరు డీఎస్పీ వర్మ, అడిషనల్ ఎస్పీ జి.వెంకటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరికుని పరిశీలించారు. ఈ ఫిర్యాదుపై క్లూస్ టీం, జాగిలాలను సంఘటన స్థలానికి రప్పించి ఆధారాలు సేకరించారు. కేసును సీఐ కె.వెంకటేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ

గోపాలపురం: ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు వారి పనితీరు మెరుగుపరుకోవాలని తూర్పుగోదావరి జిల్లా ఎయిడ్స్, లెప్రసీ, టీబీ నిర్మూలన అధికారి డాక్టర్ ఎస్.వసుంధర అన్నారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషయన్లు పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. రికార్డులు పరిశీలించారు. టెక్నీషియన్లు మంజరి, కిషోర్, భీమరాజు ఉన్నారు.